
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

మంగళవారం 8 ఏప్రిల్ 2025


## ప్రజల దృష్టిలో సమస్యలు – అధికారులపై కలెక్టర్ సీరియస్

## ప్రజావాణిలో 65 ఫిర్యాదులు – అలసత్వం చూపితే ఉపేక్షించం

### : కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్**...సమస్యలతో వేదనపాలవుతున్న ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులు మరిచిపోతే సహించేది లేదని, గైర్హాజరయే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అధికారులపై సీరియస్ అయ్యారు.సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో 65 పిటిషన్లు అందాయి. ప్రజలు భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, ఇరిగేషన్, భూ సర్వే, పంచాయతీ వ్యవహారాలపై తమ విన్నపాలను కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేల్చిచెప్పారు:

"ప్రజావాణి పేరుకు మాత్రమే కాదు, పరిష్కారాలకు వేదిక కావాలి. సమస్యల్ని వేలాడదీయడం ఇక అనుమతించం. ఏ ఒక్క ఫిర్యాదునైనా నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం."

ఆన్‌లైన్ రికార్డుల పరిశీలన, ఫీల్డ్ వెరిఫికేషన్ తక్షణమే పూర్తి చేసి నివేదికలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, డి.ఆర్.ఓ పద్మజ రాణి, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా వైద్యాధికారి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



## కష్టాల కడలిలో చైల్డ్ హెల్ప్ లైన్




మిగతా 2లో

## కంది తహసిల్దార్‌గా ఆశాజ్యోతి బాధ్యతల స్వీకరణ



కంది సూర్య మేజర్ న్యూస్.....సంగారెడ్డి జిల్లా కంది మండలానికి కొత్త తహసిల్దార్‌గా ఆశాజ్యోతి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రోజున ఆమె అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు కంది తహసిల్దార్‌గా పనిచేసిన విజయలక్ష్మి బదిలీపై కలెక్టరేట్ 'సీ' విభాగానికి వెళ్లారు.ముని పల్లి మండలానికి తహసిల్దార్‌గా సేవలందించిన ఆశాజ్యోతి కందికి బదిలీపై వచ్చారు. ఆమెను కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి మాట్లాడుతూ, మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రతి యత్నం చేస్తానని తెలిపారు.

## వికలాంగులకు దారేది..? అడ్డుగా అడిషనల్ కలెక్టర్ వాహనం!



సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్....సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వికలాంగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వచ్చిన వారికి, అక్కడ ఊహించని ఇబ్బంది ఎదురైంది. అడిషనల్ కలెక్టర్ వాహనం వికలాంగులు వెళ్లే ర్యాంపుకు అడ్డంగా నిలిపివుండటంతో, వారు లోపలికి వెళ్లేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. "సారు, మేము లోపలికి వెళ్లాలంటే చాలా కష్టం అవుతోంది. ఎవరూ పట్టించుకోవడంలేదు!" అంటూ వికలాంగులు తమ గోడును పత్రికా విలేకరులతో పంచుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వికలాంగులకు సౌకర్యాలు కల్పించాలి అని ఎన్ని మార్గదర్శకాలు వచ్చినా, అవి అమలులో లేవని ఈ ఘటనతో స్పష్టమవుతోంది.అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ కార్యాలయాలే వికలాంగులకు అవరోధాలుగా మారుతున్నాయా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వికలాంగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## సానుకూలంగా స్పందించిన కేంద్ర సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ



*మిరుదొడ్డి, మేజర్ న్యూస్ :*
మండల కేంద్రంలోనీ శ్రీ సీతారాముల దేవాలయం భూములు భూకబ్జా దారుల వల్ల అన్యాక్రాంతానికి గురవుతున్నట్లు మండల కేంద్రానికి చెందిన సాన తిరుపతి బిజేపీ నాయకుడు, సమాచార హక్కు చట్టం కార్యకర్త ఆదివారం రోజున కరీంనగర్ లోని బిజేపీ కార్యాలయంలో కేంద్ర సహాయ మంత్రి,ఎంపీ బండి సంజయ్ ని కలిసి రామాలయం భూములను ప పరిరక్షించాలంటూ కోరగా బండి సంజయ్ సానుకూలంగా స్పందించి నట్లు తెలిపారు.దేవాలయం భూములు ఎవరు ఆక్రమించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించినట్లు తెలిపారు.

# పోతరం గ్రామ పెద్ద చెరువు లోకి గోదావరి నీళ్లు

## - సంబరాలు జరుపుకున్న గ్రామ ప్రజలతో : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని పోతరం గ్రామం లోని పెద్ద చెరువు లకు మల్లన్న సాగర్ ద్వారా పోతారం గ్రామంలో పెద్ద చెరువులోకి గోదావరి నీళ్లు రావడంతో పోతారం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం శ్రీరామనవమి రోజున చెరువు లోకి గోదావరి నీళ్లు వచ్చాయని ఇప్పుడు దేవుని దయ వల్ల చెరువు లోకి గోదావరి నీళ్లు వచ్చాయని వచ్చే శ్రీరామనవమి వరకు మా గ్రామంలోకి గోదావరి జలాలు రావాలని స్వామివారిని ప్రార్థించడంతో ఆ స్వామివారి ఆశీస్సులతో అదివారం రోజున శ్రీరామనవమి రోజునే నీళ్లు రావడం చాలా ఆనందంగా ఉందని ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి. ఈ కార్యక్రమములో గ్రామ ప్రజలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 190 సర్వే నెంబర్ లో రెండెకరాల అసైన్డ్ భూమి ఎలా పట్టాయింధి

*- రెవెన్యూ కార్యాలయంలో పూర్తి రికార్డులు ఉన్నాయా లేవా?*
*- ఆర్ టి ఐ ద్వారా రికార్డు అడిగితే అధికారులు ఎందుకు ఇవ్వడం లేదు?*



కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మన్నాన్పల్లి గ్రామ రెవెన్యూ శివారులోని 190 సర్వే నంబర్లలో రైతుల నుండి ప్రైవేటు వ్యక్తులు భూమి కొనుగోలు చేశారు. అనుమతులు తీసుకోకుండానే ఫామ్ హౌస్ నిర్మాణం చేశారు. 190 / ఆ, 190ఆ1 లో పూర్తి విస్తీర్ణం రెండు ఎకరాలు
అసైన్మెంట్ గా ఉన్న భూమి 2003- 2004లో పట్టా భూమిగా మార్చి కొనుగోలు చేశారు. ప్రస్తుతం మా భూమిలో మామిడి తోట సాగు చేస్తున్నారు. అసైన్డ్ భూమి గ్రామంలోని నిరుపేద రైతులకు ఇవ్వాలి కానీ అందుకు విరుద్ధంగా స్థానికేతరులైన హైదరాబాద్ కు చెందిన బడా బాబులకు అసైన్మెంట్ భూమిని ఎలా పట్టాగా మార్చారు అధికారులు విచారణ చేసి అసలైన నిరుపేద రైతులకు ఆ భూమి చెందేలా చూడాలి.
189 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి నా పట్టా భూమి నా?
సేతువారులో పోరంబోకు ప్రభుత్వ భూమి గా ఉంది?
ఈ భూమి వివాదాస్పదంగా ఎందుకు మారింది?
189 సర్వేనెంబర్ సుమారు 45 ఎకరాల వరకు ఉంటుంది 1955-56 కు ముందు సేతు వార్ పోరంబోకు భూమిగా ఉంది. 1955-56 తరువాత రికార్డు ప్రకారం ప్రభుత్వ భూమి 1989-90 తర్వాత రికార్డులో పట్టా భూమిగా మారింది 2018లో ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేసిన భూమిని నాలా కన్వర్షన్ కోసం దరఖాస్తు పెట్టుకున్నారు కానీ అప్పుడున్న రెవెన్యూ అధికారులు రికార్డులు తనిఖీ చేసి 1955- 56 లో ప్రభుత్వ భూమిగా ఉండడం వల్ల నాల కన్వర్షన్ తిరస్కరించారు 2020లో ధరణి పోర్టల్ ఏర్పాటు చేశారు అప్పుడు ఈ సర్వే నంబర్ను ప్రొబిటేల్లో పెట్టేశారు. 2024 లో ప్రొబిటెడ్ లో ఉన్న 189 సర్వే నంబర్ అప్పటి రెవెన్యూ అధికారులు తీసివేశారు. తర్వాత రైతుల నుంచి కొనుగోలు చేసిన ప్రైవేటు వ్యక్తులు ఈ భూమిని వెంచర్ల ఏర్పాటు చేసి రియల్ ఎస్టేట్ వ్యా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రికార్డులను పరిశీలించి కోట్ల విలువైన ప్రభుత్వ అసైన్మెంట్ భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి'ని సన్మానించిన మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:పటాన్చెరువు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా స్థానిక కాంగ్రెస్ నాయకులు, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి ఘనంగా సన్మానించారు. చైర్మన్, డైరెక్టర్ల ఎన్నికపై హర్షం వ్యక్తం చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి నిరంతరం ప్రభుత్వం తరపున కృషి చేయాలని మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పి. లక్ష్మా రెడ్డి , మాజీ కోప్షన్ మెంబర్ మునీర్ , స్థానిక నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి , సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , రాష్ట్ర కార్మిక నాయకులు వి. వరప్రసాద్ రెడ్డి , వెంకటయ్య , చక్రపాణి , రాజ్ గోపాల్ , మాజీ ఎంపీటీసీ రాజు , పాండు , మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ , తాహీర్, యువజన నాయకులు అబ్దుల్ బషీర్ , మధుకర్ రెడ్డి , ఇమ్రాన్ , సోహైల్ , కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి'ని సన్మానించిన పటాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్

జిన్నారం మేజర్ న్యూస్:పటాన్ చేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఆత్మ కమిటీ డైరెక్టర్లు గా పుల్లగుర్ల లక్ష్మారెడ్డి, మునీర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొల్లారం మున్సిపల్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ని, ఆత్మ కమిటీ డైరెక్టర్లని కలిసి ఘనంగా సన్మానించారు. చైర్మన్, డైరెక్టర్ల ఎన్నికపై హర్షం వ్యక్తం చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి నిరంతరం ప్రభుత్వం తరపున కృషి చేయాలని మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కాటా సుధా రాణి గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్, మాజీ కోప్షన్ మెంబర్ మునీర్ , స్థానిక నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి , సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , రాష్ట్ర కార్మిక నాయకులు వి. వరప్రసాద్ రెడ్డి , వెంకటయ్య , చక్రపాణి , రాజ్ గోపాల్ , మాజీ ఎంపీటీసీ రాజు , పాండు , మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ , తాహీర్, య-ువజన నాయకులు అబ్దుల్ బషీర్ , మధుకర్ రెడ్డి , ఇమ్రాన్ , సోహైల్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్ల్స్ హై స్కూల్ లో రోటరీ క్లబ్

## ఉచిత హెల్త్ క్యాంప్



కొండాపూర్ మేజర్ న్యూస్: వి ద్యార్థులకు పేదలకు తమ వంతుగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు మందులను అందించడమే రోటరీ క్లబ్ ముఖ్య ఉద్దేశం అని రోటరీ క్లబ్ చందానగర్ డైరెక్టర్ సుభాష్ కర్ కేరా అన్నారు. సోమవారం అనంతసాగర్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉ న్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎన్. జయలక్ష్మి అధ్యక్షతన రోటరీ క్లబ్ చందానగర్ ఏఎంసి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసే విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ .జయలక్ష్మి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఏఎంసి హాస్పిటల్ వారు విద్యార్థుల కోసం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి సేవలు చేయడం సమాజ సేవ కోసం రోటరీ క్లబ్ సేవలు విశేషం అన్నారు. విద్యార్థుల కచ్చితంగా మందులను వైద్య సేవలను అందించి విద్యార్థులకు తోడ్పాటు అందించడం హర్షించదగిందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి రంజిత్ సభ్యులు ఆదిత్య రెడ్డి, గోపికృష్ణ, వైద్యులు హరికిషన్, అఖిలారెడ్డి, అలేఖ్య, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

# శ్రీ పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన ఆహ్వానము



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ సమీపంలోని సూరారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గ్రామ బొడ్డురాయి, నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ, గాలి పోచమ్మ, ఊరడమ్మ, గడిమెసమ్మ, జంట నాగుల విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవమునకు పులిమామిడి రాజు ను ఆహ్వానించిన సూరారం గ్రామస్తులు. ఈ నెల తేది 14 సోమవారము రోజున ఉదయం 10 గం. లకు గణపతి పూజ, పుణ్యాహవాచనము, హెూమము, జలాధివాసము,108 కళశములచే మహా స్నానము, దాన్యాధివాసము, శయ్యాధి వాసము, మంగళ హారతి, ప్రతిరోజు తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందని, కార్యక్రమాలు తేది 14 సోమవారం నుండి మొదలుకొని తేది 16 బుధవారం వరకు జరుగుతాయని,16వ తేదీన ఉదయం 9.50 ని. షాలకు మిథునలగ్న పుష్కరాంశసుముహూర్తమున శ్రీశ్రీశ్రీ గురు శివయోగి శివాచార్య మహా స్వామి వారి అమృత హస్తములతో యంత్ర ప్రతిష్ట గావించబడునని, ఇట్టి వైదిక నిర్వహణ మాడుగుల సర్వోత్తమ్ శర్మ( అయ్యప్ప పంతులు) బృందంచే నిర్వహించబడునని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అశోక్, నారాయణ గౌడ్, రాములు, శ్రీను, రాజు, సంతోష్, రాజు ముదిరాజ్, మహేష్, ప్రదీప్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బొల్లారం మున్సిపల్‌లో విద్యుత్ అంతరాయం

జిన్నారం మేజర్ న్యూస్:ఐడిఏ బొల్లారం పారిశ్రామిక వాడలో, పలు వార్డులలో విద్యుత్ సరఫరా లో నేడు ఉదయం10:00 నుండి 11:30 వరకు రెండు సబ్ స్టేషన్ 3, సబ్స్టేషన్, పరిధిలలోనీ విద్యుత్ మరమ్మత్తుల నేపథ్యంలో గాంధీ నగర్, జ్యోతి నగర్ కాలనీలు, ఓల్డ్ విలేజ్ జ్యోతి నగర్, ట్యాంక్ ఏరియా, కొత్త బస్టాండ్, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, గోప్ ఏరియా, బస్టాండ్ ఏరియా లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని గృహ వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు గమనించి సహకరించాలని ఏడిఈ మాధవరావు, ఏ ఈ రామకృష్ణ రెడ్డి కోరారు.

# ఈ నెల 27న జరిగే కే సి ఆర్ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలి

## - దుబ్బాక క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమైన

## : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో నిర్మించిన మల్లన్న సాగర్ ప్రాజెక్టు ద్వారా ప్రతి గ్రామంలో చెరువులు నిండు కుండల తలపిస్తున్నాయి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇంక అక్కడక్కడ కాలువలు పూర్తి కాలేదని కాలువలు పూర్తి చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. తన స్వంత గ్రామమైన దుబ్బాక మండల పరిధిలోని పోత రం గ్రామములోని పెద్దచెరువు లో నికి మల్లన్న సాగర్ నీళు రావడం సంతోషంగా ఉందని అన్నారు. దుబ్బాక లోని క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న ముఖ్య కార్యకర్తల తో సమావేశం నిర్వహించారు. ఈనెల 27 తేదీన జరిగే కెసిఆర్ భారీ బహిరంగ సభ గురించి నాయకులకు తెలియజేశారు. వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో దుబ్బాక నుండి కార్యకర్తలు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ హోదాల్లో పని చేసినటువంటి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. పార్టీ కార్యకర్తలను కోరారు. త్వరలో ప్రతి మండలంలో ఒకరోజు ఆయా



గ్రామాల నాయకులను ప్రజా ప్రతినిధులను కార్యకర్తలను పిలుచుకొని దిశా నిర్దేశం చేస్తానని తెలిపారు. ఈ సమావేశ తేదీని త్వరలోనే ప్రకటిస్తానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పార్టీ కి పూర్వ వైభవం తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ కొత్త కిషన్ రెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల కడలిలో చైల్డ్ హెల్ప్ లైన్

**-పగలు రాత్రి తేడా లేకుండా శ్రమ దోపిడీ.. -టైం కు జీతాలు రాక, రవాణా ఖర్చులు అధికారులు ఇవ్వక ఇబ్బందుల పాలు..**

సిద్ధిపేట రూరల్,మేజర్ న్యూస్: జాతీయ స్థాయిలో బాలల రక్షణ తో పాటు, సంరక్షణ అవసరం అయిన బాలల కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పనిచేస్తుంది. 24గంటలు పని చేసే ఉచిత, అత్యవసర ఫోన్, అవుట్ రీచ్ సేవ సౌకర్యం ను ప్రభుత్వం రూపొందించింది. మన రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 8మంది సిబ్బంది అందులో పని చేస్తుండగా, అందులో ఒక కో- ఆర్డినేటర్, కౌన్సిలర్, ముగ్గురు సూపర్వైజర్స్, ముగ్గురు కేసు వర్కర్ లు 24 /7 అందుబాటులో ఉండాలి. హెల్ప్ లైన్ కాల్స్ కు స్పందిస్తూ కేస్ వర్కర్లు ఫీల్డ్ కి వెళ్లాలి. కాగా చైల్డ్ లైన్ సంబంధిన గైడ్ లైన్స్ ను తుంగలో తొక్కి ఉన్నత అధికారులు వీరిని ఇష్టం వచ్చిన రీతిగా వాడుకుంటున్నారు. జిల్లాలో ఎంత దూరం ఉన్నా పంపడంతో పాటు, వారికి రవాణా ఖర్చులు ఇవ్వడం లేదన్నారు.వారికి వచ్చే జీతం ప్రతీ నెలా రాకపోవడం, వారు ఇచ్చే అరకొర జితానికి వారి చదువుకు సంబంధం లేని పనులు కూడా చేపించడం, బి అర్ బి కో-ఆర్డినేటర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వాళ్లు చేయాల్సిన పనిని కూడా కేసు వర్కలతో చేయిస్తుండడం తో వాళ్ళు ఇబ్బందులు పడుతున్నారు. పనివిధి విధానాలు పకడ్బందీగా అమలు కావడం తో పాటు, జితాలు నెల నెల రావాలని, ఫీల్డ్ కు వెళ్లితే రవాణా ఖర్చులు ఇవ్వాలని, తమపై ఉన్నత అధికారుల ఆధిపత్యం తగ్గాలని వారు కోరుతున్నారు.

**వీలైతే చేయండి లేదా మానేయండి..**

జిల్లా అధికారులతో కుమ్మకై సూపర్వైజర్ల డ్యూటీ అయిన నైట్ డ్యూటీ కూడా కేసు వర్కర్లము చేస్తున్నామని, మేం ఎందుకు చేయాలి అని అంటే 'జాబ్




నుంచి తీసేస్తాం.. వీలైతే చేయండి లేదంటే మనేయాలని బెదిరిస్తున్నారని కేసు వర్కర్లు వాపోతున్నారు. దీంతో తాము చేసేదేమీ లేక సచ్చుకుంటు అధికారులు ఏ పని చెప్పినా చేయాల్సివస్తుందని అంటున్నారు.

**వచ్చే అరకొర జీతం లోను కోతలు..**

కేసు వర్కర్లకు 15,600 రూపాయల జీతం కాగా, అందులో నుండి ఏజెన్సీలు కమిషన్ల పేరిట రెండు నుండి మూడు వేలకు పైగా తీసుకుంటున్నారని, గతంలో ఉన్న ఏజెన్సీ వారు రెండు నుండి మూడు వందల రూపాయలు మాత్రమే తీసుకునేవారని, ఇప్పుడు 3000 వరకు తీసుకోవడంతో తమకు వచ్చే అరకొర జీతంలో ఈ కటింగులు పోతే ఏం మిగులుతుందని వాపోయారు. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు స్పందించి, తమకు వచ్చే జీతాన్ని సవ్యంగా తమ అందేలా చూడాల్సిందిగా కోరారు.

# భయపెడుతున్న కాలుష్య రక్కసి

**- పరిశ్రమల రసాయన వ్యర్ధాలతో భూగర్భ జలాలు కలుషితం**

**- విషంగా మారుతున్న భూగర్భ జలాలు**

**- విచ్చలవిడిగా పరిశ్రమలు రసాయన వ్యర్థా జలాలు విడుదల, రెడ్డి మిక్స్ ఘన వ్యర్థాలు పారబోత**

**- పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**: ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మారెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:పారిశ్రామిక వాడలో వేసవికాలంలో కూడా పరిశ్రమల రసాయన వ్యర్థా జలాలు పరిశ్రమలకు ఆనుకొని ఉన్న బహిరంగ కాలువలలో , ఆసాని చెరువుకుంటలలో రసాయన వ్యర్థా జలాలు విడుదల యదేచ్ఛగా కొనసాగుతుంది. ప్రతిరోజు రాత్రి సమయంలో తమకు అడిగే నాథుడే లేడని పలు పరిశ్రమల యజమాన్యాలు రెచ్చిపోతున్నారు. జిన్నారం మండలంలో బొల్లారం, కాజిపల్లి, గడ్డపోతారం పారిశ్రామిక వాడల్లో కొన్ని వందల సంఖ్యలో కెమికల్ పరిశ్రమలు ఉన్నాయి.ఈ పరిశ్రమలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వ్యర్థా జలాలను గుట్టు చప్పుడు కాకుండా, ఘన వ్యర్థాలు రెడ్డి మిక్స్ వ్యర్థాలు చెరువుకుంటలలో, పరిశ్రమలో బయట ప్రధాన కాలువలలో, జనవాసాల లోకి, బహిరంగ ప్రదేశాల్లోకి విడుదల చేయడం పరిపాటిగా పెట్టుకున్నారు. ఈ క్రమంలో పారిశ్రామిక వాడకు చెందిన స్థానిక ప్రజలు పరిశ్రమలు అవలంబిస్తున్న విధానంపై తీవ్రంగా ధ్వజమెత్తుతున్నారు. ఈ మేరకు సాయంత్రం వేళలో ,అర్ధరాత్రి సమయంలో



పరిశ్రమలు వదులుతున్న కాలుష్య రసాయన వ్యర్థాలపై పలుమార్లు పిసీబీ అధికారులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. కాగా సోమవారం



జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి కాలుష్యానికి గురవుతున్న ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ పరిశ్రమలు చేస్తున్న నిర్వాహకంపై దీంతో సమీపంలో ఉన్న గ్రామ ప్రజలు, మున్సిపల్ ప్రజలు అస్వస్థతకు గురై అనారోగ్యం బారిన పడుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పి సి బి యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పరిస్థితికి మరింత కారణమన్నారు. ఫిర్యాదులు అందినా కూడా తనిఖీలు చేసి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.ఉదయం సాయంత్రం వేళల్లో వాయు కాలుష్యంతో ఘాటైన వాసనలు వాతావరణంలోకి విడుదల చేయడంతో ముక్కు పుటలు అదిరేల పరిశ్రమలు యదేచ్ఛగా వదులుతున్నారన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవ మనుగడ దుర్భరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్యానికి కారణమైన పరిశ్రమల యజమాన్యాలను గుర్తించి, విచారణ జరిపి తగువిధంగా కఠిన చర్యలు తీసుకోవాలని పిసిబి అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆదర్శ్ రెడ్డి ని సన్మానించిన అమీన్పూర్

## మాజీ కౌన్సిలర్లు మరియు టిఆర్ఎస్ నాయకులు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్చెరు నియోజకవర్గం బి.ఆర్.ఏస్ పార్టీ కోఆర్డినేటర్ గా ఆదర్శ్ రెడ్డి నియమించినందుకు పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధి ఎక్స్ కౌన్సిలర్లు,ఉపేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కొల్లూరు గోపాల్ ముదిరాజ్,ప్రమోద్ రెడ్డి,బిజిలి రాజు, జగదీశ్వర్, ఎక్స్ కాప్షన్ మెంబర్ యూనిస్, ఎక్స్ ఎం.పిటిసి అనిల్ , బిఆర్ఎస్ నాయకులు గోపి,జనార్ధన్ రెడ్డి,రఘుపతి రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిటి వరం



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన వ్యక్తికి విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందిన చిన్న ఘన్ పూర్ గ్రామానికి చెందిన కడల కుమార్ కు సీఎం రిలీఫ్ ఫండ్ 60000/- రూపాయల చెక్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజబోయిన అశోక్, మండల కోశాధికారి చందాపురం మధుసూదన్ రెడ్డి, వడ్ల లక్ష్మీపతి, నాగోని శేఖర్, మోర శేఖర్, నాయికోటి రమేష్, పుల్లబోయిన నగేష్, అల్లిపురం యాదగిరి, వెంకటాపురం నర్సింలు, పుల్లబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాల పెంపు కోరుతూ ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి వినతి



సంగారెడ్డి మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సీటీ స్కాన్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాల సంఖ్యను పెంచి, నిపుణులైన సిబ్బందిని నియమించాలని కోరుతూ ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి మెడికల్ కాలేజ్ అనుబంధమవడంతో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ప్రస్తుతంగా అందుబాటులో ఉన్న స్కానింగ్ యంత్రాలు మరియు సిబ్బంది రోగుల అవసరాలను తీరుస్తున్నాయనే చెప్పలేమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్కానింగ్ సేవలు ఆలస్యం కావడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సీటీ స్కాన్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేయడంతో పాటు, నిపుణులైన సాంకేతిక సిబ్బందిని నియమించాలన్నారు. తద్వారా రోగ నిర్ధారణ త్వరగా పూర్తయ్యి, సమయానుగుణంగా వైద్య సేవలు అందుతాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, శ్రీ జగద్గురు రవిదాస్ మోచి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజు మార్కుంది, ఫోరమ్ సభ్యులు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం

◆ అధ్యక్షుడిగా నాయికోటి భోజయ్య ◆ ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి రమేష్ ◆ కార్యవర్గం ప్రమాణ స్వీకారం పూర్తి

◆ నేటి నుంచే రెండు కొత్త హామీలకు పాలకవర్గం ఆమోదం : అభినందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, మేజర్ న్యూస్...పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. డివిజన్ కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో సోమవారం ఉదయం నూతన అధ్యక్షుడిగా నాయికోటి భోజయ్య ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులందరూ తమ తమ ప్రమాణ స్వీకారాలను పూర్తి చేశారు. నూతన కార్యవర్గంలో మున్నూరు కాపు కుల సభ్యులందరికీ సముచిత న్యాయం జరిగేలా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాయికోటి భోజయ్య మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రెండు కొత్త హామీలకు శ్రీకారం చుట్టారు. మున్నూరు కాపు కుల సంఘ సభ్యులలో ఎవరైనా అకాల మృతి చెందితే, గతంలో 10 వేలకే పరిమితమైన దహన సంస్కారాల ఆర్థిక చేయూతను 21 వేలు అందించేలా నూతన కార్యవర్గం ఆమోదించింది. సంఘ సభ్యులలో ఎవరైనా నిరుపేద ఆడబిడ్డ కల్యాణానికి పూస్తే మెట్టెలు ఇస్తామని అధ్యక్షుడు తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీలన్నింటినీ విడతల వారీగా అమలు చేస్తామని ఆయన తెలిపారు.



**– కొలువుదీరిన పాలకమండలి...**

గౌరవ అధ్యక్షులుగా బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి రమేష్ కుమార్, ముఖ్య సలహాదారుడిగా నర్ర బిక్షపతి, గౌరవ సలహాదారులుగా కాసాల శంకర్, బాయికాడి పెంటయ్య, కోశాధికారిగా గాదె మహేందర్, సహాయ కోశాధికారిగా మేకల శివకుమార్ ఉపాధ్యక్షులుగా నాయికోటి జీతయ్య, కాసాల యాదయ్య ,నర్ర రామారావు ,మైలారం అశోక్ , గాదే సుధాకర్, యంజాల మల్లేష్ కార్యదర్శులుగా కొడకంచి భార్గవ్, మేకల జగదీష్, సంయుక్త



కార్యదర్శులుగా గాదె శ్రీనివాస్, సంజీవ్, నాయి కోటి సత్యం, నర్రా సత్యనారాయణ, ఉప్పరి అభిషేక్ కుమార్, ప్రచార కార్యదర్శులుగా యంజాల రాజేష్, మున్నూరు విక్రం, మల్లం పవన్, నాయికోటి శ్రీకాంత్ లతోపాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు



**– అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి...**

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మున్నూరు కాపు సంఘం కొత్త పాలక మండలిని అభినందించారు. సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు నూతన కార్యవర్గానికి తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్, నివర్తిదేవ్ ఎట్టయ్య, టప్పా కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొల్కూరి నరసింహారెడ్డి, ఉప్పరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఎక్స్ ఫ్లోరా అవార్డులు










పటాన్ చెరు మేజర్ న్యూస్ : రవీంద్ర భారతి హైదరాబాద్ ఎక్స్ ఫ్లోరా అవార్డుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడి. లక్ష్మి ది మాస్టర్ మైండ్ శ్రీ కృష్ణవేణి పాఠశాలల చైర్మన్ లు రాజు సంగాని, కల్నల్ శ్రీనివాస్ రావులు ప్రొఫెసర్ విశ్వం పాల్గొన్నారు. ఈ అవార్డుల కార్యక్రమానికి ముత్తంగి క్రిష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఎక్స్ ఫ్లోరా అవార్డులు రాష్ట్ర లెవల్ అవార్డు లో మొదటి బహుమతులను జి. కీర్తిక, యన్. జాహ్నవి, రీజినల్ లెవల్లో పి. యశ్వంత్ , జి.పి. మాధురి ఆర్. సహస్రరెడ్డి, యన్ హర్లిక్, యన్. ప్రమోద్, సి. హెచ్. సహస్ర, సిహెచ్.చెర్రివరం ఆలియాబేగమ్, ఇ. నిహారిక రెడ్డి జెడి లక్ష్మినారాయణ చేతుల మీదుగా ఎక్స్ ఫ్లోరా అవార్డ్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. రాజేష్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నానని ఇదేవిధంగా విద్యార్థులు మరెన్నో రాష్ట్ర. అంతరాష్ట్ర అవార్డులను గెలుపొందాలని అన్నారు విద్యార్థులకు విద్యుత్ తో పాటు వారిలో ఉన్న ప్రావీణ్యతను గుర్తించి విద్యార్థులకు ఎల్లవేళలా తమ కళాశాల తరపు నుండి ఉపాధ్యాయులు కనీ నేను గానీ ముందుండి సహాయం చేస్తామని అన్నారు.కృష్ణవేణి పాఠశాల అంటే ఒక విద్యనే కాదు అందించేది విద్యార్థులు దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడమే కృష్ణవేణి విద్యాసంస్థల బాధ్యతగా తీసుకుంటుందని ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్ అన్నారు.

## గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి



మేజర్ న్యూస్,నంగునూరు: సిద్ధిపేట జిల్లా కలెక్టరేట్లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే పంగ మల్లయ్య సోమవారం గుండెపోటుతో మరణించారు. పాలమాకుల గ్రామానికి చెందిన పంగ మల్లయ్య వీఆర్ఏ గా పని చేస్తూ ఇటీవల జూనియర్ సహాయకుడిగా పదోన్నతి పొందాడు. సోమవారం ఉదయం పాలమాకులలోని తన ఇంటి నుంచి కలెక్టరేట్ కు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఆకస్మాత్తుగా చాతి నొప్పి వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా ఆసుపత్రికి చేరక ముందే చనిపోయారు. పంగ మల్లయ్య మరణంతో పాలమాకుల గ్రామంలో విషాదం నెలకొంది. మల్లయ్య ఆకస్మిక మరణంతో అతని భార్య గీత, ఇద్దరు కుమారులు నిఖిలేష్ (9), విద్యాదీప్(8) రోదనలు పలువురి కంటి తడి పెట్టించాయి. మల్లయ్య అంత్యక్రియల నిమిత్తం కలెక్టరేట్ కు చెందిన అధికారు రూ.20 వేలు అందించారు.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### -ఈరోజు ప్రజావాణిలో 95 దరఖాస్తుల స్వీకరణ



ప్రజావాణి కార్యక్రమంలో అధికారులను ఆదేశించిన. కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద పలు సమస్యలపై అందించిన దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అనే దృష్టితో ప్రతీ దరఖాస్తుదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట సమయంలో స్పందించాలని సూచించారు. ప్రజలు అధికారులను నేరుగా కలిసే వేదిక ప్రజావాణి అని పేర్కొంటూ, ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగ జీవితానికి ఆశీర్వాదం అని కలెక్టర్ స్పష్టం చేశారు. ధరణి సమస్యలు – 09, భూ సమస్యలు-38, పింఛన్ కొరకు-05, ఇతర సమస్యలు- 43 మొత్తం-95 దరఖాస్తు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు, ఏవో యూనస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుజలనిధి కళావేదికల ప్రారంభం - ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన హరీశ్ రావు

మేజర్ న్యూస్,నంగునూరు: సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట చింతల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన సుజలనిధి, కళావేదికలను మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఏకశిలా ఫ్యాబ్రికేటర్స్ రాళ్ళబండి వెంకట రమణ చారి స్వంత ఖర్చులతో వీటిని నిర్మించారు.ఈ సందర్భంగా సీతారాముల స్వామి దేవాలయంలో హరీశ్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకట రమణ చారి ఎమ్మెల్యే హరీష్ రావును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అంతకుముందు రాళ్ళబండి వెంకట రమణ చారి ఆధ్వర్యంలో సీతా రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు. కళ్యాణం అనంతరం ఆలయ సన్నిధిలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం నర్మెట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, కూతురు రాజిరెడ్డి, నాయకులు నారాయణ, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పథకం నిరుపేదల కుటుంబాలపాలిట వరం

## ● రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశ పెట్టడం శుభపరిణామం

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ : కొల్చారం మండలం రాంపూర్ లో సన్నబియ్యం లబ్బిదారిదుర్గ రాజు గృహంలో కుటుంబం సభ్యుల తో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ .సోమవారం జిల్లా కలెక్టర్ సన్న బియ్యం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు
ఈ పథకం ప్రయోజనాలు తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా కొల్చారం మండలం రాంపూర్ లో విస్తృతంగా పర్యటించి సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గరాజు కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో.మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం" అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపులకు గాను 07 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు
సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా తీసుకుని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేక రీసైకిలింగ్ చేయడం, వేరే వారికి అమ్మడం జరిగేదని తెలిపారు ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికీ చెక్ పెడుతూ సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు
క్షేత్రస్థాయిలో సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధిదారుల స్పందన తెలుసుకోవడానికి కుల్చారం మండలం రాంపూర్ గ్రామ సందర్శించడానికి





రావడం జరిగిందని కలెక్టర్ వివరించారు.సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రుచికరమైన భోజనం చేస్తున్నామని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారు స్వయంగా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లు

## తహసిల్దార్ పై చర్యలు తీసుకోండి : కెవిపిఎస్



సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్... కొండాపూర్ మండలంలో మల్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో కొంతమంది వ్యక్తుల భూమిని అక్రమంగా వేరే వారి పేర్లపై రిజిస్ట్రేషన్ చేసిన అప్పటి తహసిల్దార్ అనితపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తహసిల్దార్ విధులను దుర్వినియోగం చేసి నిబంధనలకు వ్యతిరేకంగా భూమి రిజిస్ట్రేషన్లు జరిపిందని తీవ్ర ఆరోపణలు చేశారు."ఇది కేవలం చిన్నపాటి పొరపాటు కాదు... ఇది ప్రజల ఆస్తులపై జరిగే అక్రమ దాడి," అని మండిపడ్డ మాణిక్, బాధితులకు న్యాయం కల్పించాలంటే వెంటనే అధికారులపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అక్రమాలపై ప్రభుత్వం నిద్రమోదం వీడి తహసిల్దార్ అనితను ప్రశ్నించకపోతే, ఉద్యమానికి సిద్ధం కావాలని హెచ్చరించారు. మల్కాపూర్ ప్రజలు ఎంతో కాలంగా ఈ వ్యవహారంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని, ఇకపైనా ఇలాంటి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చెయ్యాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలతో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ వికాసం పై అదనపు కలెక్టర్ నగేష్ కలిసి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ ప్రక్రియలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో బాలుర జూనియర్ కాలేజ్ నందు ఇంటర్మీడియట్ పేపర్ వాల్యూవేషన్ సెంటర్ పరిశీలన కలెక్టర్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.... మెదక్ జిల్లా కేంద్రంలో బాలుర జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను సోమవారం నాడు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యవేక్షించారు.వాల్యూషన్ సెంటర్లో మౌలిక వసతులు గురించి సెంటర్ ఇంచార్జ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రాల్లో బాలుర జూనియర్ కాలేజ్ నందు మార్చి-06 నుండి ప్రారంభమై 07 ఏప్రిల్, 2025ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ ముగిసింది అన్నారు. ఈ సెంటర్లో రీకౌంటింగ్ రీవాల్యుయేషన్ ప్రక్రియ నడుస్తుందనితెలిపారు. సుమారు 690 మంది అధ్యాపకులు మూల్యాంకన ప్రక్రియలో పాల్గొని దాదాపు 01 లక్ష 87 వేల జవాబు పత్రాలు మూల్యాంకనం చేశారని ఒక్కో అధ్యాపకుడు రోజుకు 30 జవాబు పత్రాలను మూల్యాంకనం చేశారని వివరించారు. ఈరోజు ఆర్థిక శాస్త్రం సంబంధించిన సబ్జెక్టుతో వాల్యుయేషన్ ప్రక్రియ ముగిసిందని రీకౌంటింగ్ రీవాల్యుయేషన్ ప్రక్రియ నడుస్తుందన్నారు.త్వరలో ఫలితాలను విడుదల చేసేందుకు బోర్డు సన్నాహాలు చేస్తోంది. అని వివరించారు.మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ పేపర్



వాల్యుయేషన్ సెంటర్ తీసుకురావడానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేసిన కృషి మరువలేనిది.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, కోడింగ్ ఆఫీసర్ శేషాచారి, అసిస్టెంట్ కోడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల శక్తికి టెక్నాలజీ తొడైతే

## సమాజం అభివృద్ధి చెందుతుంది : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....సోమవారం నమో డ్రోన్ దిది కిసాన్ డ్రోన్ ఆపరేటర్ శిక్షన పై హేటిరో,సింక్రో,ఫ్లయింగ్ వెడ్జ్, కంపెనీల అధికారులతో కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ మహిళల శక్తికి టెక్నాలజీ తొడైతే ,సమాజం అభివృద్ధి చెందుతుందని మహిళలు టెక్నాలజీ పై అవగాహన కల్గి ఉండడం వల్ల మహిళలకు,మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సాధికారత కల్పించడం ,
వ్యవసాయ, ఉద్యాన సేవలు అందించడానికి డ్రోన్ లు అందించడం లక్ష్యం గా పెట్టుకొని మహిళలకు అదనపు ఆదాయాన్ని పొంది ఆర్థిక సాధికారత,స్థిరమైన జీవనోపాధికి దోహదం పడుతుందని కలెక్టర్ తెలిపారు. డ్రోన్ శిక్షణ ట్రైనింగ్ ను రాష్ట్ర స్థాయి లో మొదటి సారిగా మన జిల్లా లో ప్రారంభించామన్నారు.ఈ ట్రైనింగ్ ను క్షేత్రస్థాయిలో అమలుపరచుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ట్రైనింగ్ ను క్షేత్రస్థాయిలో అమలుపరచుటకు
చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.త్వరిత గతిన మహిళలకు డ్రోన్ లను బ్యాంక్ నుంచి కానీ శ్రీనిధి ద్వారా రుణాలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ జ్యోతి, అదనపు డి ఆర్ డి ఓ జంగారెడ్డి వివిధ కంపెనీల ప్రతినిధులు హేటిరో హెడ్ సుధాకర్, సింక్రో సర్వీస్ హెడ్ నరసింహ, ఎరోస్పేస్ హెడ్ విజయ్ కుమార్, పాల్గొన్నారు.



# గంజాయి విక్రయిస్తూ సేవిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన ములుగు ఎస్ఐ విజయ్ కుమార్

గజ్వేల్ మేజర్ న్యూస్ : నిందితుల వివరాలు

1 సారా నవీన్ తండ్రి కృష్ణ, వయస్సు: 21 సంవత్సరాలు, కర్కపట్ల గ్రామం, మర్కూక్ మండలం,

2 కేతావత్ సంజయ్ కుమార్ తండ్రి శంకర్ నాయక్, వయస్సు: 20 సంవత్సరాలు, R/o జలాల్‌పూర్, మునీరాబాద్,బొమ్మలరామారం మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా

3 సోమాజిపల్లి తండా, కార్తీక్ తండ్రి రాములు ఏ బి బాలయ్య, వయస్సు: 20 సంవత్సరాలు,, అహ్మద్‌గూడ గ్రామం మరియు మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,

4 సారా అశోక్, తండ్రి సారా జంగీర్ బాబు, వయస్సు: 20 సంవత్సరాలు, కరకపట్ల గ్రామం, మర్కూక్ మండలం, సిద్దిపేట జిల్లా,

5 సారా సుధాకర్ తండ్రి భీములు, వయస్సు:23 సంవత్సరాలు, కరకపట్ల గ్రామం మర్కూక్ మండలం,

ములుగు మండలం కొట్యాల గ్రామ శివారు లో గంజాయి త్రాగుతూ అమ్ముతారని విశ్వసనీయమైన సమాచారం ప్రకారం ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బందితో వెళ్లి ఐదుగురు వ్యక్తులు గంజాయి సేవిస్తూ మరియు గంజాయి విక్రయిస్తూ ఉన్నారు, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించి లివారి వద్ద నుండి గంజాయి 920 గ్రాములు, మరియు నగదు డబ్బులు 33,000/- 2 మోటరసైకిల్ లు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం



చేసుకొని పై నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని ములుగు ఎస్ఐ తెలిపారు. గ్రామాలలో మండల కేంద్రంలో పరిశ్రమలలో ఎవరైనా అక్రమంగా గంజాయి అమ్మిన మరియు సేవిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని సూచించారు లేదంటే ములుగు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు గంజాయి ఇతర మత్తు పదార్థాలను సహమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను గమనిస్తూ ఉండాలని తెలిపారు వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు

# రాయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన శివకుమార్ పాటిల్



రాయికోడ్,. సూర్య మేజర్ న్యూస్: మండలంలోని రాయి పల్లి గ్రామంలో సోమవారం నాడు, పదిలక్షల రూపాయలతో నిధులతో సీసీ రోడ్డు రోడ్డు ఎస్సీ కాలనీలో మరియు బిసి కాలనీలో ,సీసీ రోడ్డు పనులు ప్రారంభించినారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, ఐదు లక్షల రూపాయలు, మరియు మంత్రి సహకారంతో ఐదు లక్షలు మంజూరు అయినట్టు తెలిపినారు. సిసి రోడ్డు మంజూరు చేసినందుకు, గ్రామస్తులు ,మంత్రి దామోదర్ రాజనర్సింహకు , గారికి ధన్యవాదములు తెలిపినారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే గ్రామాలు అభివృద్ధి చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో, శివ కుమార్ పటేల్, బొగ్గులంపల్లి ఎత్తిపోతల పథకం చైర్మన్ యాదుల్ పటేల్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండల కేంద్రంలో, సిసి రోడ్డు పనులు ప్రారంభం

వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండల కేంద్రంలో, సోమవారం నాడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన ,సీసీ రోడ్డు పనులు ప్రారంభించినారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, ఐదు లక్షల రూపాయలు, మంజూరు అయినట్టు తెలిపినారు. సిసి రోడ్డు మంజూరు చేసినందుకు, గ్రామస్తులు ,మంత్రి దామోదర రాజనర్సింహకు ,ధన్యవాదములు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో, ఆత్మ కమిటీ అధ్యక్షులు, కచూర్ రావు, వెంకటరావు, శ్రీకాంత్ రెడ్డి, దిగంబర రావు, నరసింహ గౌడ్ ,బగ్గీ ఇస్మాయిల్ ,సాధకలి ,రాందాస్, తదితరులు పాల్గొన్నారు.



# షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు


## ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం




సిద్దిపేట:మేజర్ న్యూస్: షెడ్యూల్డ్ కులాల్లోని విద్యార్థినీ, విద్యార్థులను ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ పనిచేస్తుందని సొసైటీ అధ్యక్షుడు మహంకాళి అన్నారు.సోమవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు పొన్నమల్ల రాములుతో కలిసి మహంకాళి మాట్లాడుతూ షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థిని విద్యార్థులైన పదవ తరగతి,ఇంటర్,డిగ్రీ, పీజీ ఆపై తరగతులు చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొసైటీ ఆధ్వర్యంలో ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు.అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ పురస్కారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థికి నగదు,ప్రశంసా పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అన్ని వర్గాల షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులు 10 తేదీలోపు సొసైటీ సభ్యులను సంప్రదించాలని లేదా 9440494886,9866362177,9553681116 నంబర్లకు వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు పంపాలని సూచించారు.మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో సొసైటీ ఏర్పాటు చేశామని అప్పుడు సమకూర్చిన నగదును ఫిక్స్ డిపాజిట్ చేసి దానిపై వచ్చిన వడ్డీతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు.ఈ మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు రామస్వామి,సత్యకృష్ణ,చంద్రం,సత్యనారాయణ తదితరులుపాల్గొన్నారు.

# చేర్యాల సర్కిల్ పరిధిలో ఉన్న కేడి, డిసి, రౌడీ సస్పెక్ట్ లకు

## కౌన్సిలింగ్ నిర్వహించిన సి. ఐ. ఏల్ శ్రీను



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలో కొన్ని సంవత్సరాల నుండి దొంగతనము ఇతర కేసులలో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన వారిపై హిస్టరీ షీట్స్ ఉన్న వారిని ఈరోజు పోలీస్ స్టేషన్కు పిలిపించి వారి యొక్క జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూ సత్ప్రవర్తనతో మెలగాలి, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి గత కొన్ని సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడిన వారి యొక్క షీట్స్ కమిషనర్ మేడం గారి ఆదేశాల మేరకు వారి యొక్క నేర ప్రవృత్తి ప్రవర్తనను బట్టి షీట్స్ తొలగించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, మంచి ప్రవర్తనతో జీవించాలని తెలిపారు, కేడి, డిసి, రౌడీ, సస్పెక్ట్ లు సత్ప్రవర్తనతో ఉన్నవారికి పోలీసుల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.నిరంతరం నిఘా కొనసాగుతుందనిసస్పెక్ట్ ల పై హిస్టరీ షీట్స్ మెయిన్టైన్ చేస్తున్నామన్నారు. ఎటువంటి గొడవలు సృష్టించడం గాని, వేరే వ్యక్తులను రెచ్చగొట్టడం వంటివి చేయకూడదని శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగేలాగా ప్రవర్తించ కూడదని శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, గొడవలు, అల్లర్లు, ఆవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని మరియు చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడునని, నేరస్తుల కదలికలపై పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు మరియు శాంతియుత వాతావరణానికి భంగం కలిగేస్తే కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నిరేష్, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని

## ప్రారంభించిన అధికారులు- ప్రజాప్రతినిధులు





రేగోడు మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఇస్తున్న సన్న బియ్యం పథకాన్ని సోమవారం రేగోడు మండలంలోని జగిర్యాల, కొండాపురం, ఆర్. ఇటిక్యాల, కొత్వాల్ పల్లి, మర్పల్లి, గ్రామాల తోపాటు తదితర గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సన్నబియా పథకాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఫెరోజ్, రెవెన్యూ అధికారులు, మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్, మాజీ ఎంపిటిసిలు నాగిరెడ్డి, గాండ్ల నర్సింలు,నాయకులు పాంపపార్టీ రాములు, నాగప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భద్ర రెడ్డి, లక్ష్మణ్, డీలర్లు మాణిక్యం, కల్పన హన్మాండ్లు, పార్టీ శ్రేణులు జ్ఞానేశ్వర్,అంజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట నూతన ఎస్ఐగా

## బాధ్యతలు చేపట్టిన రాజేష్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల నూతన ఎస్సైగా రాజేష్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలో ఎస్ఐగా విధులు నిర్వహించిబదిలీపై నిజాంపేటకు వచ్చారు. నిజాంపేట మండలంలో విధులు నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డి, మెదక్ ఎస్పీ ఆఫీస్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు శాంతి భద్రత నియమాలు పాటించాలన్నారు.

# జాతీయ స్థాయి శిక్షణకు ఎంపికైన

## - లచ్చపేట మోడల్ స్కూల్ విద్యార్థులు

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: ఇస్రో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యువికా-








2025 శిక్షణ కార్యక్రమానికి జనవరి నెలలో దేశవ్యాప్తంగా 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఇందులో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి 350 విద్యార్థులు ఎంపికయ్యారు. మన రాష్ట్రం నుండి 12 మంది విద్యార్థులు ఎంపిక కాగా వారిలో లచ్చపేట మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ కౌశిక్ సుశాంత్ ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు మే నెలలో 15 రోజులపాటు ఇస్రో పరిశోధన కేంద్రంలో శిక్షణకు వెళ్ళవలసి ఉంటుంది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను గైడ్ టీచర్ జ్యోతి ని పాఠశాల ప్రిన్సిపల్ సామలేటి బుచ్చిబాబు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన పాక ప్రియాంక కుటుంబ సభ్యులకు సోమవారం గ్రామ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా రూ.60 వేల సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు పంజా మహేందర్,పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,జాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న గిరిజన శక్తి రాజ్యాంగ రక్షణ ర్యాలీ

## గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డా.వెంకటేష్ చౌహన్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఏప్రిల్ 14న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ రక్షణ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వెంకటేష్ చౌహన్ వెల్లడించారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ర్యాలీ బషీర్ బాగ్ చౌరస్తా లో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి ట్యాంక్ బండ్ 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు సాయంత్రం వేళలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు అలాగే ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు కళాకారులతో భారీ ఎత్తున జరుపనున్నట్లు చెప్పారు. నేడు భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేద అణగారిన, గిరిజన దళిత బహుజన వర్గాలకు భవిష్యత్తులో రిజర్వేషన్లను లేకుండా చేయాలని కుట్ర చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే గిరిజనుల భాషలను గుర్తించకుండా అవమానిస్తుందని ఎన్నో ఏళ్ల నుంచి బంజారా భాష "గోర్ భోలి"ని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్న పట్టించుకోవటం లేదని ధ్వజమెత్తారు ఈ ర్యాలీ కి వచ్చే ప్రతి ఒక్కరు గౌరవప్రదమైన సూటు, కోటు వేసుకొని,రాజ్యాంగాన్ని చేత పట్టుకొని రావాలని కోరారు. ముఖ్య అతిథి గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 12 ఏళ్ల అయినా, బిజెపి ప్రభుత్వం చెప్పిన నల్లధనం పేదల ఎకౌంట్లోకి రాలేదని ఎద్దేవా చేశారు ప్రైవేట్ సెక్టార్లో రిజర్వేషన్ ఇవ్వకుండా కుట్ర చేస్తుందని, నేడూ మోడీ అంబానీ ,అదానీలకు వత్తాసు పలుకుతూ దేశాన్ని మొత్తం ప్రైవేట్ సెక్టార్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో గిరిజన హక్కుల కోసం ఛలో ఢిల్లీ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు కార్తీక్ నాయక్, భరత్, హైదరాబాద్ ఇంచార్జ్ చిరంజీవి నాయక్,మున్నా నాయక్, శంకర్ నాయక్, శ్రీమన్ నాయక్, హెచ్ సి యు విధ్యార్థి నాయకుడు ప్రవీణ్ నాయక్, శివా చౌహన్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.ఈ ర్యాలీ కి మద్దతుగా తెలంగాణ ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐతరాజు అభేందర్ ,దళిత్ యూత్ ఫోర్స్ అధ్యక్షులు కొండ్రపల్లి రమేష్, ప్రైవేట్ ఉద్యోగులు సంఘం సందీప్ , నరేందర్, బి. సి. నాయకులు వేమూలూరి అనిల్ చారి మద్దతు ప్రకటించారు. గిరిజన నాయకులు తరుణ్. నిఖిల్. భరత్.ఉమేష్ సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 16న కేఎస్ పీపీ పట్టభద్రుల దినోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరుకానున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రతిష్టాత్మక కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తృతీయ పట్టభద్రుల దినోత్సవాన్ని ఏప్రిల్ 16న (బుధవారం) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెర్ సెమినార్ హాలులో నిర్వహించనున్నారు. పబ్లిక్ పాలసీ స్నాతకోత్తర (పీజీ) డిగ్రీని పూర్తిచేసిన దాదాపు 30 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా పట్టాలను ప్రదానం చేయనున్నారు. దీనికి ముఖ్య అతిథిగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు హాజరు కానున్నారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్, ఉపకులపతి ఎర్రోల్ డిసౌజా, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, కేఎస్ పీపీ డీన్, రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్, రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొననున్నారు. ఈ చిరస్మరణీయ సందర్భం గ్రాడ్యుయేషన్ విద్యార్థుల కృషి, అంకితభావాన్ని గుర్తించడమే కాకుండా, ప్రగతిశీల, సమ్మిళిత సమాజాన్ని రూపొందించడంలో ప్రజా విధానం యొక్క కీలక పాత్రను కూడా నొక్కి చెబుతుంది. పాలనలో నాయకులను ప్రోత్సహించాలనే తన లక్ష్యాన్ని కేఎస్ పీపీ కొనసాగిస్తున్నందున, ఈ కార్యక్రమం ప్రజాక్షేత్రంలో అర్థవంతమైన మార్పు ను నడిపించడానికి భవిష్యత్ సహచరులకు ప్రేరణగా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నారు.

# బూత్ స్థాయిలో పార్టీని అభివృద్ధి చెయ్యాలి

## -నేషన్ ఫస్ట్- పార్టీ సెకండ్ - సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో ముందుకు సాగాలి -బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:బూత్ స్థాయిలో పార్టీని అభివృద్ధి చెయ్యమని, కార్యకర్తలే పార్టీ కి బలం అని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పలు డివిజన్లో పార్టీ జెండా ఆవిష్కరించారు. శ్రీ నగర్ కాలనీ డివిజన్ అధ్యక్షురాలు గారపాటి అనంత లక్ష్మి ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమం లో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి బీజేపీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగిందని,నాటి నుండి నేటి వరకు నేషన్ ఫస్ట్- పార్టీ సెకండ్ - సెల్ఫ లాస్ట్ అనే నినాదంతో ముందుకు వెళ్ళుతూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా పనిచేస్తూ, పార్టీ 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై, నేడు 15 రాష్ట్రాలలో అధికారంలో ఉన్నామంటే అది కోట్లలాది మంది కార్యకర్తలే కారణమని తెలిపారు. పార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు, కార్యకర్తలందరినీ స్మరణ చేసుకుంటూ, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ గా అవతరింప చేసి, అత్యధిక పార్టీ సభ్యులు కలిగిన భారతీయ జనతా పార్టీ అని అన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు కార్యకర్తలందరికీ పేరుపేరునా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ కార్యక్రమాలు చెయ్యడం లో శ్రీ నగర్ కాలనీ డివిజన్ అధ్యక్షురాలు గారపాటి అనంత లక్ష్మి చేస్తున్న కృషిని దీపక్ రెడ్డి తో పాటు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర, జిల్లా, పార్లమెంటరీ పార్టీ, అసెంబ్లీ, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నడక, వ్యాయామాలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ వ్యాయాయం,నడక చేయడం వల్ల తమ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మరియు సామాజిక కార్యకర్త తయిబా తస్మీన్ అన్నారు. సోమవారం పాతబస్తీ అలియాబాద్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ వ్యాధులపై అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి మనిషి గుండె సమస్యలు కిడ్నీ సమస్యలు మహిళలకు గైనకాలజీ సమస్యలతో బాధపడుతున్నారని ఉదాహరణలతో వివరించారు, వాటిని అరికట్టాలంటే ప్రతి రోజు వ్యాయామం నడక యోగ చేయాలన్నారు.అలియాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శృతి మాట్లాడుతూ ... ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకోగలమని అన్నారు. పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్య సూత్రాలు వివరిస్తూ చైతన్య పరిచారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ... గత 40 సంవత్సరాలుగా ఆరోగ్య సమస్యలపై క్యాన్సర్, కిడ్నీ, మలేరియా, గుండె, హైపర్ టెన్షన్,చక్కర వ్యాధి,గుట్కా తదితర వ్యాధులపై నిర్విరావంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ప్రతి సంవత్సరం దాదాపు 3 లక్షల మంది మహిళలు గర్భం లేదా ప్రసవం కారణంగా తమ ప్రాణాలను కోల్పోతున్నారని అయితే రెండు మిలియన్లకు పైగా పిల్లలు వారి జీవితంలో మొదటి నెలలోనే మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తూ సేవలందిస్తున్న కటికం రోజా ను సేవా పురస్కారంతో పాటు శాలువా, మెమెంటో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కోవిడ్ పిరియడ్ లో సేవలు అందించి అందరి మన్ననలు పొందినందుకు రాష్ట్రం నుండి ఒక్కరికే ఈ సేవ రత్న పురస్కారం ప్రదానం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాశమని శ్యామ్ రావు ముదిరాజ్, ఫూల్ బాగ్ చెమన్ ప్లేగ్రౌండ్ సీనియర్ సిటిజెన్లు కే. హనుమంత్ రెడ్డి నరేందర్ రెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకుడు బి వై శ్రీకాంత్, జి నవీన్ కుమార్, కిరణ్ చారి, ఆంజనేయులు చారి, ఆసుపత్రికి సిబ్బంది సత్య రాణి ఎం నిర్మల రాణి డి వనిత ఏ గాయత్రి సుమలత వంశీకృష్ణ కే నర్సింగరావు తదితరులు శాలువా పూలమాల తో రోజాను ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు.

# హెచ్ఎమ్ఏటి లో 'హెూమియో పేస్ట్ 2కే25' బ్రోచర్ ఆవిష్కరణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్ఎమ్ఏటి) ప్రతినిధులు హెూమియో ఫెస్ట్ 2కే25 బ్రోచర్ ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ లోని కార్యాలయంలో గల జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో హెచ్ఎమ్ఏటి అధ్యక్షులు డాక్టర్ గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ దుర్గాప్రసాద్ లు మాట్లాడారు. హెూమియోపతి వైద్య సృష్టి కర్త డా.శామ్యూల్ హానిమన్ 270 వ జయంతిని ఈనెల 30న ఖైరతాబాద్ లోని ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ వేడుకలలో ఒక్కరోజు సైంటిఫిక్ సెషన్ ' హెూమియో ఫెస్ట్ 2కె25'ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లోని అన్ని హెూమియో వైద్య కళాశాలల విద్యార్థులు , పోస్ట్ గ్రాడ్యుయేట్ లు వివిధ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వీరితో పాటు నగరంలోని ప్రాక్టిషనర్ లు అధికసంఖ్యలో హాజరు కాగలరని కోరారు. ఈ సందర్భంగా అన్ని ప్రముఖ హెూమియో మందుల కంపెనీల ప్రతినిధులను అహ్వానించి వివరాలు తెలియజేశారు. విద్యార్థుల కార్యక్రమాలతో పాటు డా.ఎన్.రామయ్య స్మారక ఉపన్యాసాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ఇండోర్ నుండి ప్రముఖ హెూమియో వైద్యుడు డా.వైభవ్ జైన్ ' అగ్రో హెూమియోపతి ' అంశం పై ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డా.వేణుగోపాల్ గౌరి , ఉపాధ్యక్షులు డా. మధు వారణాశి , డా. మాణిక్ ప్రభు , డా.ఆనంద్ రావు మేన్ని , డా.రాజేశ్రీ షా , సహాయ కార్యదర్శులు డా. ఎన్.యస్. రఘురాం , డా. గణేష్ ఆచార్య ,డా. అన్నపూర్ణ మంతా ,డా. సాయి శృతి , ఆర్గనైజింగ్ కార్యదర్శులు డా. గౌతమ్ రాళ్ళబండి ,డా.చాముండేశ్వరి కె, మెంబర్లు డా. సతీష్ కృష్ణ , అరుణ్ కాంత్ , డా హర్షిత , డా. మహేక్ తదితరులు పాల్గొన్నారు.

# నయనానందకరం సీతారాముల కల్యాణం





హయత్ నగర్, మేజర్ న్యూసః శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కల్యాణం ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో పూజారులు కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలచివచ్చి కల్యాణతంతును తిలకించి, పరవశించారు.కాలనీల్లో..హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శివాలయం, ఇన్ఫర్మేషన్ కాలనీ, సూర్యానగర్ కాలనీ, కుంట్లూర్ రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయంలో, వీరభద్ర కాలనీ, మన్సూరాబాద్ డివిజన్ శివంహిల్స్ కాలనీ, వీరన్నగుట్ట శిర్డీసాయి నగర్ కాలనీ, ప్రగతి నగర్, నాగోల్ డివిజన్ పరిధిలోని ఆనంద్ నగర్, జైపురి కాలనీతో పాటు వివిధ కాలనీల్లో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు.హాజరైన ప్రముఖులు..ఆయా డివిజన్ల పరిధిలో నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ ఎస్, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాపూ జై భీమ జై సంవిధాన్ అభియన్ కార్యక్రమంలో
## పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : ఏఐసీసీ ఆదేశాల మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్ గిద్ధ మండల్ దామరగిద్ద గ్రామంలో నిర్వహించిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రిజర్వేషన్లను తెచ్చి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు ప్రతి ఒక్కరికి ఎన్నికల్లో అవకాశం కలిగించాలని ఉద్దేశంతో రిజర్వేషన్ తెచ్చి ప్రతి ఒక్క సామాజిక వర్గానికి న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే అన్నారు కాంగ్రెస్ పార్టీ అంటే అన్ని వర్గాలకు అన్ని కులాలకు చెందిన పార్టీ అని అన్ని వర్గాలకు సమన్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే అన్నార ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏంటంటే భారత రాజ్యాంగ పరిరక్షణకై మరియు స్వతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ లాంటి వారిపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి ఆ మహాత్ముల యొక్క ప్రతిష్టలను దెబ్బతీయాలని చూస్తున్న బిజెపి సర్కార్ కు బుద్ధి చెప్పాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అయిన అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై మరియు వారు రచించిన రాజ్యాంగంపై చేసిన ఆరోపణల దృష్ట్యా మనందరం అర్థం చేసుకోవాలి బిజెపి సర్కార్ రాజ్యాంగం పై చేసిన ఆరోపణలను ప్రజలందరూ అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు పేదవాడి కడుపు నింపాలని ఇప్పుడున్న సమాజంలో ఒక గొప్ప వాడే సన్న బియ్యం తినే పరిస్థితుల్లో ఉంది కానీ మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి విషయాన్ని గమనించి ఒక ఉన్నవాడే కాకుండా ఒక పేదవాడు కూడా ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన పది సంవత్సరాల నుండి ఏ ఒక్క రోడ్డును వేయకుండా కేవలం బిఆర్ఎస్ నాయకుల ఆస్తులను ఎలా పెంచుకోవాలి ఎలా సంపాదించాలి అని అలానే కబ్జాలను చేస్తూ 10 సంవత్సరాలగా కాలయాపన చేశారు కానీ ఏమాత్రం ఏ ఒక్క రోడ్డుపైన కానీ కనీసం గుంతలను పూడ్చలేదని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ ఎంపిటిసి పండరినాథ్ పాటిల్ గణపతి రావు పాటిల్, శరణప్ప షేరీకర్, కుషాల్ రావు, కొట్ట రవీందర్, బసవరాజు పాటిల్, వీరన్న, దత్తు, విజప్ప, శరణప్ప, మలిగే రాజు, నర్సింలు, సల్మాన్ టెంట్ హౌస్ రఘు, విజయ్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పాటిల్ మాజీ సర్పంచ్ అనిల్ పాటిల్ మాజీ జెడ్పిటిసి రూప్ సింగ్ అంబేద్కర్ సేవా సమితి సభ్యులు మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
## : జిల్లా కలెక్టర్....మను చౌదరి...



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జిలు మొత్తం 54 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..
## : ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జ్ వెల్దుర్తి వెంకటేష్ గౌడ్



రామాయంపేట మేజర్ న్యూస్ : రాజీవ్ యువ వికాస్ పథకాన్ని యువకులు సద్వినియం చేసుకోవాలని ఎంఎస్ఎస్ఓ నిజాంపేటమండల ఇన్చార్జ్ వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఈనెల 14 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించడం జరిగిందని. నిరుద్యోగుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఇట్టి అవకాశాన్ని నిజాంపేట మండలంలోని యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
## : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.గతంలో సన్నవరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత మాదే అన్నారు.10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేయని అభివృద్ధి ఏడాదిలోనే చేసి చూపించామన్నారు.ఈ కార్యక్రమంలోడిఆర్డిఓ శ్రీనివాసరావు, ఇన్చార్జ్ తహసిల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి,మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఏపిఎంరాములు,తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,సత్యనారాయణ రెడ్డి, తాజామాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,మధు-సూదన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,భాస్కర్ గౌడ్,ముత్యం రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శేఖర్,పంజా మహేందర్,నసీరుద్దీన్,వెంకటేష్ గౌడ్,లింగం గౌడ్,బాజా రమేష్,రామచంద్రనాయక్,వినోద్ నాయక్,మోహన్ రెడ్డి,కాస రాజేశం, సీసీ లక్ష్మి, జ్యోతి,ఏఈఓ మౌనిక,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31 వరకు ఎల్ఆర్ఎస్ చెల్లించుకోవాలి
## : జిల్లా కలెక్టర్.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎల్ఆర్ఎస్ 25 శాతం రిబేట్ అవకాశం ఈనెల 31 వరకు ప్రభుత్వం పొడిగించినందున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ఎల్ఆర్ఎస్, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ గృహ నిర్మాణం, వేసవికాలంలో త్రాగునీరు సరఫరా పై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 31 వరకు జిల్లాలో 15 నుంచి 20 శాతం వరకు మాత్రమే ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేశారని, 25% రిబేట్ తో ఏప్రిల్ 31 వరకు ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చినందున గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేందుకు వారికి ప్రత్యేకంగా ఫోన్ చేయడం మరియు మెసేజ్ పంపించి అవసరమైతే స్థానిక అధికారులు వారి వద్దకు వెళ్లి ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ వరకు అవకాశం ఉన్నదని అధిక సంఖ్యలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే చూడాలని అన్నారు. అదేవిధంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి నుండి ఫిజికల్ గా సర్టిఫికెట్స్ ను త్వరగా సేకరించాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎంపిక చేసిన పైలెట్ గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని వేగిరం చేయాలని అన్నారు. నిర్దేశిత విస్తీర్ణంలో మాత్రమే నిర్మాణాలు జరిగేలా చూడాలని, బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయిన ఇండ్ల ఫోటోలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి త్వరగా నిర్మించేలా చూడాలని అన్నారు. మిగతా గ్రామాలు మున్సిపాలిటీలలో దరఖాస్తుల రీ వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఈ వేసవి కాలంలో గ్రామాలు మరియు పట్టణాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా నిర్దేశించుకున్న మాస్టర్ ప్లాన్ ప్రకారం త్రాగునీటి సరఫరా చేయాలని, సమస్య తలెత్తితే స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులతో సమస్యలను వెంటనే పరిష్కరించాలని సమస్య మరీ పెద్దదైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిపిఓ దేవకీదేవి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, డిటిసిపిఓ వందనం, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

